www.vastavam.in

# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక

ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust

| బుధవారం | 18-06-2025 |

## మూడెకరాలకు ముందు... ఆపై ఇకముందు..!

**మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా**

**1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల**



**వాస్తవం, ఖమ్మం:**

తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడిరచారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన

25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.





# సర్కార్‌పై భరోసా లేదా..?

## రైతుభరోసాపై ప్రచారం లేదు.. అంతా గప్‌చుప్‌..!!

### సీజన్‌కు నెల ముందే పెట్టుబడి సాయం ఇచ్చినా కదలిక లేదు..

### ధాన్యం సొమ్ము రైతు ఖాతాల్లో పడ్డా ఆ ప్రచారం చేసుకోవడం లేదెందుకు..?

### ఎందుకంత నైరాశ్యం.. సర్కార్‌పై ఇంకా సొంత వారికే నమ్మకం కుదరడం లేదా..?

**(దండుగుల శ్రీనివాస్)**

అమ్మిన ధాన్యం సొమ్ము వచ్చి ఖాతాల్లో పడ్డది. అంతా హ్యాపీ. ఇప్పుడు వానాకాలం సీజన్ చాలు కాబోతుంది. నెల రోజుల పాటు నాట్లు వేసుకుంటారు. దుక్కులు దున్నడం, విత్తనాలు వేసుకోవడం, ఎరువులు తెచ్చుకోవడం, కూలీలకు కైకిళ్లు.. ఇలా వరిసాగుకు పెట్టుబడి బాగానే ఉం టుంది. సరిగ్గా ఇదే సమయంలో సర్కార్ రైతుభరోసా వేసింది. ఇప్పటికే మూడెకరాలు ఉన్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా పడింది. ఇక వారం లోపు మిగితా వారికి కూడా. నిజం చెప్పాలంటే రైతులు సంతోషంగా ఉన్నారు. సరైన సమయానికి భరోసా పైసలు పడ్డాయని. అసలు వేస్తారా..? వెయ్యరా..?వేస్తే ఎప్పుడేస్తారు.? అనే సవాలక్ష అనుమానాలుండె రైతాంగంలో. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కూడా సీజన్‌కు సరైన సమయంలో డబ్బులు పడేటివి కాదు. ఆగి ఆగి.. ఆపి ఆపి.. కొన్ని కొన్ని అలా సీజన్ ముగిసే వరకు రైతుబంధు పూర్తి చేసేవాళ్లు. కానీ ఈ వానాకాలం సీజన్‌కు సరిగ్గా సమయానికి రైతు భరోసా పైసలు పడ్డాయి. ఎవరి దగ్గరా చేతులు చాపాల్సిన పనిలేదు. అప్పుల జోలికి వెళ్లాల్సిన దుస్థితి అసలే లేదు. కానీ కాంగ్రెస్ శ్రేణుల్లోనే నైరాశ్యం అలుముకున్నది. సర్కార్‌పై భరోసా వారికే లేనట్టుంది. ప్రచారంలో బాగా వెనుకబడ్డారు. సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి రాజకీయాలకు స్పందిస్తారు. మార్ఫింగులు, గ్రాఫిక్స్‌లతో ఆనందం పొందుతారు తప్ప ఇలాంటి వాటిపై మాత్రం పాజిటివ్ కామెంట్లు, ప్రచారం జోలికి వెళ్లరు. చెప్పేవాళ్లు లేరు. చేసేవారు కరువయ్యారు. ఉన్నవారికి భరోసా కరువయ్యింది. మొత్తంగా సర్కార్‌పైనే నమ్మకం సడలింది. గతంలో ఇగ రేపేస్తాం, మాపేస్తాం అని రైతుభరోసా వేయకుండా కాలయాపన చేసిన రోజులు గుర్తున్నాయి. ఇదీ అలాగేనా .? అనే అనుమానమూ కొందరిలో లేకపోలేదు. అయితే వచ్చేవి లోకల్‌బాడీ ఎన్నికలు.. మరీ ఇప్పుడు కూడా మాట తప్పితే ఇక నమ్మెదెవరు బాసు...? ముందైతే మీరు నమ్మాలి కదా సర్కార్‌ని. సన్నబియ్యం కు చేసిన హడావుడిలో పదిశాతం కూడా దీనికి చేయలేదెందుకో..? ఇది మీరిచ్చే ప్రయార్టీ. ఎప్పుడు గుర్తిస్తారు..? ఎప్పుడు మారుతారు..?? పాపం.. రేవంతు...!

## సిగ్గుపడు... తలదించుకో..!



- బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి
- వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఈ వ్యవహారంలో కెటిఆర్ సిగ్గుతో తలదించుకోవాలి
- జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్

**వాస్తవం, హైదరాబాద్:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీ చీఫ్ విరీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సల్కెట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు.

## ఎవర్నీ వదలలే... అయినా గెలవలే..!

### అగ్గిపుల్ల కుక్కపిల్ల సబ్బుబిళ్ల... కాదేదీ ఫోన్‌ట్యాపింగ్‌కనర్హం...!



**(దండుగుల శ్రీనివాస్)**

కేసీఆర్ ఓ ట్రెండ్ సెట్టర్ అందులో అనుమానం లేదు. అది ఉద్యమకాలమైనా.. సీఎంగా పరిపాలనైనా. బాగా దగ్గరగా చూసిన కొద్ది మందికి మాత్రమే తెలుసు ఆయన మేకపోతు గాంభీర్యం. చాలా పిరికి. భయం. పైసా పిచ్చి లేదు గానీ అధికారం కోసం ఆయనేమైనా చేస్తాడు. ఎవరిని ఎలా వాడుకోవాలో.. ఎక్కడ ఎవరిని నిర్దాక్షిణ్యంగా తొక్కేయాలో ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. రాజకీయాల్లో అందరినీ చూసుకుంటూ వచ్చాడు. అందరిలోంచి తనకు కావాల్సిన క్వాలిటీస్‌ను తీసుకుని తనను తాను తీర్చిదిద్దుకున్న రాజకీయ చాణక్యుడన్నమాట. అందుకే ఆయన ఇప్పటి రాజకీయాలకు ట్రెండ్ సెట్టర్. తెలంగాణ రాకముందు.. వచ్చిన తరువాత రాజకీయాల నిర్వచనం మారింది. మార్చింది కేసీయారే. అధికారం వచ్చింది. దాన్ని నిలబెట్టుకోవాలి. కాపాడుకోవాలె. పదికాలాలు పదిలంగా మనమే ఉండాలె. ఇదే తపన. ప్రభుత్వాన్ని కూల్చేస్తారనే భయం ఆదిలోనే అతన్ని వెంటాడింది. అందుకే ఆయన ప్రతిపక్షాలను బలహీనం చేసే పనిని తలకెత్తుకున్నాడు. దీనికి రాజకీయ పునరేకీకరణ అని పేరు పెట్టాడు. ఫోన్ ట్యాపింగ్ చేయడం కామనే. కానీ కేసీఆర్ దీనికి ప్రత్యేకతను తీసుకొచ్చాడు. ఎవరినీ వదల్లేదు. యథారాజా తథా ప్రజా అన్నట్టు కేసీయారే ఫోన్ ట్యాపింగ్‌ను ఎంకరేజ్ చేస్తుండని అంతా ఎగబడ్డారు. చివరకు నమస్తే తెలంగాణలో పనిచేసే జర్నలిస్టుల ఫోన్లు కూడా ట్యాపయ్యాయి. ఏ చిన్న రిస్కూ తీసుకోదలుచుకోలేదు కేసీఆర్. ఎవరినీ నమ్మే పరిస్థితి లేదు. అందరినీ అనుమానించాల్సిందే. వాళ్ల ఫోన్లు ఏం మాట్లాడుకుంటున్నాయో వినాల్సిందే. ఏమాత్రం అనుమానం ఉన్నా.. దాన్ని ఫాలో అయి వ్యూహాన్ని విఛ్చిన్నం చేయాల్సిందే. అప్పుడు గాని కంటినిండ నిద్రపట్టదు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రవాహం పెరిగింది కేసీఆర్ పాలనలోనే. మరి అదే పంథా వేరే పార్టీలు అనుసరిస్తే మాత్రం దాన్ని ట్యాపింగ్‌ల ద్వారా తెలుసుకుని బట్టబయలు చేస్తాడు. పట్టిస్తాడు. పడేస్తాడు. ప్రతిపక్షాన్ని నిలబడనీయడు. అంతే. గెలిచి తీరాలి. అధికారం చేపట్టాలి. ఫోన్ ట్యాపింగ్ వర్థిల్లు గాక. పది కాలాలు బీఆరెస్ పాలన కొనసాగు గాక. ఇదే పాలసీ. కానీ కాలం మనం అనుకున్నట్టే సాగదు. తిరగబడుతుంది. అదే జరుగుతున్నది.

## కేసీఆర్ కోసం.. రావుల ట్యాపింగ్ ఆపరేషన్...!

**ఒకేరోజు 600మంది ఫోన్ల ట్యాప్**

- నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

**వాస్తవం, హైదరాబాద్:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత్ అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడిరది. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల విరీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు.